ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు



జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 06-10-2025 సంపుటి : 1 సంచిక :112 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## భారీ వర్షాలు.. ల్యాండ్ స్లైడ్ కారణంగా ఏడుగురు మృతి

పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ జిల్లాలో నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.



పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ జిల్లాలో శనివారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వానలు ఘోర అనర్థాన్ని మిగిల్చాయి.వివిధ ప్రాంతాల్లో వరుసగా చోటుచేసుకున్న మిగతా 2లో

## జపాన్ తదుపరి ప్రధానిగా సనై తకైచీ.. తొలి మహిళా పీఎంగా రికార్డ్ !

అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డీపీ)లో నెలకొన్న అంతర్గత విభేదాల కారణంగా జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.



అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డీపీ)లో నెలకొన్న అంతర్గత విభేదాల మిగతా 2లో

## పాకిస్థాన్ తో అలాంటి ఒప్పందమేమీ కుదుర్చుకోలేదు

భారత్‌కు ఇబ్బందికరంగా మారే చర్యలు తాము చేపట్టబోమని వెల్లడిభారత్ తమకు చిరకాల మిత్రుడని చెబుతూనే పాకిస్థాన్ తో రష్యా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటోందని, యుద్ధ విమానాలకు ఇంజన్లు సరఫరా చేస్తోందని జరుగుతున్న ప్రచారాన్ని వ్లాదిమిర్ పుతిన్ కొట్టిపారేశారు.



భారత్‌కు ఇబ్బందికరంగా మారే చర్యలు తాము చేపట్టబోమని వెల్లడిభారత్ తమకు చిరకాల మిత్రుడని చెబుతూనే పాకిస్థాన్ తో రష్యా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటోందని, మిగతా 2లో

## అన్ని మతాలను గౌరవించేవాడే అసలైన నాయకుడు



- వైసీపీ హయాంలో ఆలయాల అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశారన్న అశోక్ గజపతిరాజు
- అధికారులు పెత్తనం చేయొద్దని, భక్తులకు సేవ చేయాలని హితవు
- ఆలయాల ట్రస్ట్ బోర్డుల కార్యకలాపాలు పారదర్శకంగా ఉండాలని వ్యాఖ్య

గత వైసీపీ పాలనలో దేవదాయ శాఖ అధికారులు కేవలం మంత్రుల బూట్లు నాకుతూ కాలం గడిపారని గోవా గవర్నర్, పైడితల్లి అమ్మవారి ఆలయ అనువంశిక మిగతా 2లో

## యువత, మహిళల అకాంక్షలను అర్థం చేసుకోవాలి

స్థానిక ఎన్నికల్లో కొత్త నాయకత్వానికి యువతరానికి ప్రోత్సహించాలి

జనసేన పార్టీ శాసనసభ పక్ష సమావేశంలో పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు

జనసేన శాసనసభాపక్ష సమావేశం ముగిసింది. పార్టీ బలోపేతంపై ద 3 గంటల పాటు చర్చ సాగింది.

మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో నేతలకు జనసేన చీఫ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు ఇచ్చారు

కూటమి బలోపేతంతో పాటు ఐక్యంగా ఉండాలని పవన్ తెలిపారు

అసెంబ్లీలో ఎమ్మెల్యేలు మాట్లాడే విషయంలో జాగ్రత్త వహించాలని వెల్లడించారు.

వ్యక్తిగత విషయాలు, అధికారులను టార్గెట్ చేస్తూ మాట్లాడొద్దని, విమర్శలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

ప్రజల్లో నిత్యం ఉండేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలని ఆదేశించారు.

### అధికారులను టార్గెట్ చేయొద్దు

### స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

### జనసేన శాసనసభాపక్ష సమావేశం ముగిసింది.

జనసేన శాసనసభాపక్ష సమావేశం ముగిసింది. పార్టీ బలోపేతంపై 3 గంటల పాటు చర్చ సాగింది.మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో నేతలకు జనసేన చీఫ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు ఇచ్చారు. కూటమి బలోపేతంతో మిగతా 2లో

"ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ 5 నియోజకవర్గాల చొప్పున బాధ్యత తీసుకొని పార్టీ శ్రేణులతో మమేకం కావాలని సూచించారు. జన సైనికులు, వీర మహిళలకు భరోసా కల్పించే దిశగా అడుగులు వేయాలని తెలిపారు.



## అతని వలనే నా కూతురు పెళ్లి అమెరికాలో చేశా



- మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంట పెళ్లి సందడి నెలకొంది.
- ఆయన కుమార్తె డాక్టర్ శ్రీజ వివాహం అమెరికాలో ఘనంగా జరిగింది.
- ఇల్లినాయిస్‌లోని మహాలక్ష్మీ ఆలయంలో హిందూ సంప్రదాయాల ప్రకారం ఈ వేడుకను నిరాడంబరంగా, అత్యంత సన్నిహితుల మధ్య నిర్వహించారు.

మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన కుమార్తె డాక్టర్ శ్రీజ వివాహం అమెరికాలో ఘనంగా జరిగింది. ఇల్లినాయిస్‌లోని మహాలక్ష్మీ ఆలయంలో హిందూ సంప్రదాయాల ప్రకారం మిగతా 2లో

## డిస్టిలరీల స్థాయిలో కల్తీ మద్యం తయారీ యూనిట్లు

### టీడీపీ నాయకులే కల్తీ లిక్కర్ డాన్‌లు

రాష్ట్రంలో టీడీపీ నాయకులు కల్తీ మద్యం డాన్‌లుగా మారి, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులే పారుతోందని, టీడీపీ నేతలు కల్తీ మద్యం తయారీని పరిశ్రమ స్థాయికి తీసుకువెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు.




రాష్ట్రంలో టీడీపీ నాయకులు కల్తీ మద్యం డాన్‌లుగా మారి, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ మిగతా 2లో

## మాదకద్రవ్యాల నిర్మూలనకు 'సామూహిక బాధ్యత' అవసరం



హైదరాబాద్‌లో నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక రన్ కార్యక్రమం యువతలో చైతన్యాన్ని రగిలించింది.

ఈ పరుగులో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ డ్రగ్స్ వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ యువతకు శక్తివంతమైన సందేశాన్ని అందించారు.

హైదరాబాద్‌లో నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక రన్ కార్యక్రమం యువతలో చైతన్యాన్ని రగిలించింది. మిగతా 2లో

## తక్షణ చర్యలు చేపట్టండి

### కురుపాం, అనంతపురం ఘటనలపై సీఎం ఆరా

కురుపాం గిరిజన గురుకులంలో విద్యార్థినుల అస్వస్థత

అనంతపురం శిశు సంరక్షణ కేంద్రంలో పసికందు మృతి

రెండు ఘటనలపై తీవ్రంగా స్పందించిన సీఎం చంద్రబాబు

విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు



రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు విచారకర ఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. కురుపాం గిరిజన బాలికల గురుకులంలో విద్యార్థినులు అస్వస్థతకు గురికావడం, అనంతపురంలోని శిశు సంరక్షణ కేంద్రంలో పసిబిడ్డ మరణించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ రెండు అంశాలపై తక్షణమే చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని ఆదేశించారు. మిగతా 2లో

## బస్సు చార్జీల పెంపు దారుణం



- సిటీ బస్సు చార్జీల పెంపుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- ఒక్కసారే రూ.10 పెంచడం దుర్మార్గమైన నిర్ణయమన్న కేటీఆర్
- హైదరాబాద్ ప్రజలపై సీఎం కక్షగట్టారని విమర్శ మిగతా 2లో

## బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణకు శత్రువులే

తెలంగాణ ప్రజలను మోసగించడంలో, దోచుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ రెండు దొందూ దొందే అని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఒక పార్టీది మోస చరిత్ర, మరొక పార్టీది ద్రోహ చరిత్రంటూ ఘాటుగా విమర్శించారు.

జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన పాండు రంగారావు పటేల్, బస్వరాజ్ పటేల్, మల్లప్ప తదితరులకు మాజీ మంత్రి హరీష్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా జడ్పీ స్థానం సహా ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతుందన్నారు.

### పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం..

### "చోటా భాయ్, బడే భాయ్ ఇద్దరిదీ ఒకే తీరు."

### కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా

తెలంగాణ ప్రజలను మోసగించడంలో, దోచుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ రెండు దొందూ దొందే అని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఒక పార్టీది మోస చరిత్ర, మరొక పార్టీది ద్రోహ చరిత్రంటూ ఘాటుగా విమర్శించారు. మిగతా 2లో

పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే మేనేజ్మెంట్ కోటా సీట్లలో 85 శాతం స్థానిక విద్యార్థులకే రిజర్వేషన్లు కల్పిస్తూ, కేవలం 15 శాతం సీట్లు మాత్రమే నాన్-లోకల్ విద్యార్థులకు కేటాయించిందని గుర్తు చేశారు. ఈ విధానంతో ఆ రాష్ట్ర విద్యార్థులకు పీజీ సీట్లలో పెద్ద ఎత్తున లాభం జరుగుతోందని లేఖలో పేర్కొన్నారు.



2లో

## జూబ్లీహిల్స్, లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ 'సెంట్రల్' వ్యూహం



- రాష్ట్రంలో జూబ్లీహిల్స్ బై పోల్, స్థానిక సంస్థల ఎన్నికల వేళ తెలంగాణ బీజేపీ నేతలు అత్యవసర సమావేశం అయ్యారు.
- నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్ లో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు హాజరయ్యారు.
- రాబోయే ఎన్నికల సన్నద్ధత, అభ్యర్థుల ఎంపికపై ప్రధానంగా చర్చించారు.

## భారీ వర్షాలు.. ల్యాండ్ స్లైడ్ కారణంగా ఏడుగురు మృతి

ల్యాండ్ స్లైడ్‌ల కారణంగా ఏడుగురు మృతి చెందగా, పలువురు అదృశ్యమయ్యారు. ఇంకా అధికారికంగా మృతుల సంఖ్యను ప్రభుత్వం ప్రకటించలేదు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రవాణా పూర్తిగా స్తంభించింది. పర్యాటకుల భద్రత దృష్ట్యా గూరా?లాండ్ టెరిటోరియల్ అడ్మినిస్ట్రేషన్ అన్ని పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించింది. జిల్లా అధికారులు ప్రజలు, పర్యాటకులు తప్పనిసరి పరిస్థితులు తప్ప బయటకు రాకూడదని సూచించారు.దార్జిలింగ్-సిలిగురి మార్గం సహా పలు కీలక రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కుర్సియాంగ్ ప్రాంతంలోని దిలారామ్, విసిల్ ఖోలా వద్ద ప్రధాన రోడ్లు కొండచరియలతో పూర్తిగా మూసుకుపోయాయి. రోహిణి మార్గం కూడా తీవ్రంగా దెబ్బతింది. సిలిగురి, మిరిక్‌లకు కలుపు మార్గమైన దుధే ప్రాంతంలోని ఇనుప వంతెన కూలిపోయి పరిసర ప్రాంతాలు పూర్తిగా వేరుపడ్డాయి. అదే విధంగా పుల్బజార్ వంతెనకు కూడా తీవ్ర నష్టం వాటిల్లి, ధనాలైన్, బీజాన్‌బారి వంటి ప్రాంతాలు దార్జిలింగ్‌తో రవాణా సంబంధాలు కోల్పోయాయి. అధికారులు రక్షణా చర్యలు వేగవంతం చేస్తుండగా, వర్షాలు ఆగకపోవడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోంది

## జపాన్ తదుపరి ప్రధానిగా సనై తకైచీ.. తొలి మహిళా పీఎంగా రికార్డ్ !

కారణంగా జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఎల్‌డీపీ కొత్త అధ్యక్షురాలిగా సనై తకైచీఎన్నికయ్యారు. పార్టీ నాయకత్వం కోసం జరిగిన ఎన్నికల్లో మాజీ ప్రధాని జునిచిరో కొయిజుమి కుమారుడు షింజిరో కొయిజుమిపై తకైచీ గెలుపొందారు. ఆ దేశంలో మెజారిటీ పార్టీ అధినేత పీఎం అవుతారు కాబట్టి తకైచీ ప్రధాని కావడానికి మార్గం సుగమం అయింది. దీంతో ఆమె త్వరలోనే జపాన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనుండగా దేశ తొలి మహిళా పీఎంగా రికార్డు సాధించనునున్నారు.ఎల్‌డీపీ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అనంతరం తకైచీ పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రసంగించారు. జపాన్ పాలక పార్టీకి నూతన యుగం ప్రారంభమైందని తెలిపారు.జాతీయ రక్షణ, ఆర్థిక భద్రతపై దృష్టి సారిస్తానని చెప్పారు. కాగా, 1961లో నారాలో జన్మించిన తకైచీ కోబ్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1993 సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారి ప్రతినిధుల సభకు ఎన్నికయ్యారు. 1996లో ఎల్‌డీపీలో చేరారు. ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాల మంత్రి సహా అనేక కీలక ప్రభుత్వ పదవులను నిర్వహించారు.

## పాకిస్థాన్ తో అలాంటి ఒప్పందమేమీ కుదుర్చుకోలేదు

యుద్ధ విమానాలకు ఇంజన్లు సరఫరా చేస్తోందని జరుగుతున్న ప్రచారాన్ని వ్లాదిమిర్ పుతిన్ కొట్టిపారేశారు. భారతదేశానికి ఇబ్బందికరంగా మారే చర్యలను తాము ఎట్టిపరిస్థితుల్లోనూ చేపట్టబోమని స్పష్టం చేశారు. యుద్ధ విమానాల సరఫరా కోసం పాకిస్థాన్ తో తాము ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోలేదని పేర్కొన్నారు. భారత్‌తో పెద్ద ఎత్తున వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తున్న నేపథ్యంలో.. పాక్‌కు మద్దతుగా తాము చర్యలు తీసుకుంటున్నట్లు ప్రచారాలు చేయడం సరికాదని రష్యా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే.. ఈ విషయంపై అధికారిక ప్రకటన చేయకపోవడం గమనార్హం.పాకిస్థాన్ సైన్యం వాడుతున్న జేఎఫ్ -17 ఫైటర్ జెట్ల (చైనా తయారీ) కు అవసరమైన ఇంజన్లను రష్యా సరఫరా చేస్తోందని పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలు వెలువరించాయి. ఈ నివేదికలను ఉటంకిస్తూ.. కాంగ్రెస్ పార్టీ బీజేపీపై మండిపడింది. ప్రధాని మోదీ రష్యాను అత్యంత సన్నిహితమైన వ్యాపార భాగస్వామిగా చెబుతారని, కానీ ఆ దేశం మన శత్రు దేశమైన పాక్‌కు మద్దతిస్తోందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ ఆరోపించారు.ఇది ఇతర దేశాలతో సంబంధాల విషయంలో ప్రధాని మోదీ వైఫల్యాన్ని సూచిస్తుందని విమర్శించారు. జాతీయ ప్రయోజనాల కంటే ప్రధాని మోదీ తనకు పేరు వచ్చే విషయాలకే ప్రాధాన్యతనిస్తారని దుయ్యబట్టారు. రష్యా ఎందుకు పాక్‌కు సహకారాన్ని అందిస్తుందో మోదీ ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ ఇప్పటికీ దౌత్యం విషయంలో పాక్‌ను ఒంటరిని చేయలేకపోతున్నారని జైరాం రమేశ్ విమర్శించారు.

## అతని వలనే నా కూతురు పెళ్లి అమెరికాలో చేశా

ఈ వేడుకను నిరాడంబరంగా, అత్యంత సన్నిహితుల మధ్య నిర్వహించారు.అంబటి రాంబాబు, ఆయన అర్ధాంగితో పాటు ఇరు కుటుంబాల సభ్యులు, కొద్దిమంది బంధుమిత్రులు మాత్రమే ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులు డాక్టర్ శ్రీజ, హర్షలను అంబటి రాంబాబు అక్కడున్న వారికి పరిచయం చేశారు. తన కుమార్తె శ్రీజ అమెరికాలో ఎండోక్రైనాలజిస్ట్‌గా పనిచేస్తుండగా, అల్లుడు హర్ష సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అని, ఆయన స్వస్థలం తణుకు అని వెల్లడించారు.ఈ సందర్భంగా అంబటి రాంబాబు చేసిన ఓ సరదా వ్యాఖ్య అక్కడున్న వారిని నవ్వించింది.నిజానికి ఈ పెళ్లిని ఏపీలోనే చేయాలనుకున్నామని, కానీ ట్రంప్ కారణంగా ఇక్కడే చేయాల్సి వచ్చిందని ఆయన చమత్కరించారు. పెళ్లి కోసం ఇండియాకు వస్తే, ట్రంప్ మళ్లీ వారిని అమెరికాకు తిరిగి రానివ్వరేమోననే ఉద్దేశంతోనే ఇక్కడే పెళ్లి జరిపించామని సరదాగా వ్యాఖ్యానించడంతో అక్కడ నవ్వులు విరిశాయి. ప్రస్తుతం ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## అన్ని మతాలను గౌరవించేవాడే అసలైన నాయకుడు

ధర్మకర్త అశోక్ గజపతి రాజు సంచలన ఆరోపణలు చేశారు. ఆలయాల అభివృద్ధిని, భక్తుల మనోభావాలను పూర్తిగా విస్మరించారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విజయనగరంలో మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన దేవాలయాలను సైతం గత ప్రభుత్వం చిన్నచూపు చూసిందని అశోక్ గజపతి రాజు మండిపడ్డారు. వైసీపీ ఐదేళ్ల కాలంలో ఆలయాల అభివృద్ధి అనే మాటే వినిపించలేదని, మొత్తం వ్యవస్థను గాలికొదిలేశారని విమర్శించారు. అప్పటి దేవదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌పై కూడా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంత్రిగా ఆయన ఆలయాల అభివృద్ధికి నయా పైసా కూడా ఉపయోగపడే పని చేయలేదని ఆరోపించారు.దేవాలయాల్లో అధికారులు పెత్తనం చెలాయించకూడదని, ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోవద్దని ఆయన హితవు పలికారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, వారి విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని దేవుడికి సేవ చేయాలని సూచించారు. ఆలయ ట్రస్ట్ బోర్డుల కార్యకలాపాలు అత్యంత పారదర్శకంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నాయకత్వ లక్షణాల గురించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సొంత మతాన్ని ఆచరిస్తూనే, ఇతర మతాలను కూడా గౌరవించాలని అన్నారు. అన్ని మతాలను సమానంగా గౌరవించినప్పుడే నిజమైన నాయకుడు అవుతాడని చెప్పారు.

## బస్సు చార్జీల పెంపు దారుణం

జంట నగరాల్లో సిటీ బస్సు చార్జీలను పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒక్కసారి కనీస చార్జీని ఏకంగా 10 రూపాయలు పెంచడం దుర్మార్గమని, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిర్ణయంతో పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పటికే నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో బస్సు చార్జీలు పెంచడం వల్ల ప్రతి ప్రయాణికుడిపై నెలకు అదనంగా 500 రూపాయల భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో బడుగుజీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కనీస చార్జీపై ఏకంగా 50 శాతం పెంచడం దారుణమని కేటీఆర్ అన్నారు. విద్యార్థుల బస్ పాస్ చార్జీలు, టీ-24 టికెట్ ధరలు పెంచిన ప్రభుత్వం, ఇప్పుడు సామాన్య ప్రజలపైనా భారం మోపుతోందని మండిపడ్డారు.

## జూబ్లీహిల్స్, లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ 'సెంట్రల్' వ్యూహం

రాష్ట్రంలో జూబ్లీహిల్స్ బై పోల్, స్థానిక సంస్థల ఎన్నికల వేళ తెలంగాణ బీజేపీ నేతలు అత్యవసర సమావేశం అయ్యారు.నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్ లో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. రాబోయే ఎన్నికల సన్నద్ధత, అభ్యర్థుల ఎంపికపై ప్రధానంగా చర్చించారు. ముఖ్యంగా తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఈ అవకాశాన్ని బీజేపీ ఎలా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై నేతలకు రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కీలక దిశానిర్దేశం చేస్తున్నట్లు సమాచారం.

## వాయుగుండం ఎఫెక్ట్.. ఏపీలో భారీ వర్షాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పై వాయుగుండం ప్రభావం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో వచ్చే మూడు గంటల్లో పలు జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కడప, అనంతపురంలో వర్షం పడే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఈ క్రమంలో ఏపీలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, మరికొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. అక్కడక్కడ పిడుగులు పడవచ్చని తెలిపారు. 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని తెలిపారు. ఇప్పటికే భారీ వర్షాలతో ఏపీలోని పలు జిల్లాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. తిరుపతిలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు.

# యువత, మహిళల అకాంక్షలను అర్థం చేసుకోవాలి

పాటు ఐక్యంగా ఉండాలని పవన్ తెలిపారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు మాట్లాడే విషయంలో జాగ్రత్త వహించాలని వెల్లడించారు. వ్యక్తిగత విషయాలు, అధికారులను టార్గెట్ చేస్తూ మాట్లాడొద్దని, విమర్శలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.ప్రజల్లో నిత్యం ఉండేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలని ఆదేశించారు. కార్యకర్తలకు, పార్టీకి మధ్య గ్యాప్ రాకుండా చూసుకోవాలని పవన్ కళ్యాణ్ తెలిపారు. త్వరలో జిల్లాల పర్యటనకు వస్తాను.. నియోజకవర్గాల్లో పెండింగ్ హామీలు, ప్రధాన సమస్యలను నా దృష్టికి తీసుకురావాలని పార్టీ నేతలకు పలు కీలక ఆదేశాలు ఇచ్చారు.ప్రజాప్రతినిధులుగా మనమందరం యువత, మహిళల ఆకాంక్షలను అర్థం చేసుకోవడం చాలా అవసరం. ఆయా వర్గాల అభివృద్ధి, సంక్షేమం, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పన, రహదారుల నిర్మాణం, అభివృద్ధి, రక్షిత తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, డంపింగ్ యార్డుల ఏర్పాటు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీటికి అవసరమైన ప్రాజెక్టుల సాధన, నిధుల సమీకరణపై ప్రతి శాసన సభ్యుడు అధ్యయనం చేసి ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు.మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిన్న జనసేన పార్టీ శాసన సభా పక్ష సమావేశాన్ని నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పాలన, రాజకీయపరమైన అంశాలపై పవన్ దిశానిర్దేశం చేశారు.

ప్రజా ప్రతినిధులు 5 నియోజకవర్గాల చొప్పున..

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ 5 నియోజకవర్గాల చొప్పున బాధ్యత తీసుకొని పార్టీ శ్రేణులతో మమేకం కావాలని సూచించారు. జన సైనికులు, వీర మహిళలకు భరోసా కల్పించే దిశగా అడుగులు వేయాలని తెలిపారు. ఈ క్రమంలో వారితోపాటు ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని, తద్వారా ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారులకు సంక్షేమం ఏ విధంగా చేరుతుంది, అక్కడి యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఏ విధంగా కల్పించాలి, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం లాంటి విషయాలపై దృష్టి సారించాలని తెలిపారు. అదే సందర్భంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కల్పిస్తున్న రహదారుల కల్పన, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించాలని, కూటమి ప్రభుత్వం ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియచేయాలన్నారు. ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పన, రహదారుల అభివృద్ధి, రక్షిత తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, డంపింగ్ యార్డుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందుకోసం శాసన సభాపక్షం నుంచే ఒక్కో అంశంపై ఒక్కో కమిటీ వేసుకొందామన్నారు. ఆరు వారాల్లోగా ఆయా కమిటీలు నివేదికలు అందించాలని తెలిపారు.

నవతరం రాజకీయ, సామాజిక ఆలోచనలు తెలుసుకోవాలి

జనసేన పార్టీకి మిలీనియల్స్ బలంగా నిలిచారు. అదే క్రమంలో వారి ఆకాంక్షలు గ్రహించాలన్నారు. వారితోపాటు 'జెన్ జీ' తరంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ, చర్చిస్తూ ఉండాలని సూచించారు. ఈ తరం వారి రాజకీయ, సామాజిక ఆలోచనలు అర్థం అవుతాయని, వారు తీసుకొస్తున్న ఆవిష్కరణలు తెలుస్తాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్‌ను ఎలా నిర్మించి, ఎన్ని వందల కోట్లు ప్రజా ధనాన్ని ఖర్చుపెట్టిందీ కూడా నవ తరానికి స్పష్టంగా తెలుసునని అన్నారు. మనం కచ్చితంగా రుషికొండ ప్యాలెస్‌ను సద్వినియోగపరచడంపై బలంగా దృష్టిపెట్టాలన్నారు. నిర్దిష్ట కాల వ్యవధిలో రుషికొండ ప్యాలెస్ ను వినియోగంలోకి తీసుకురావడం చాలా అవసరమన్నారు. ఆ దిశగా ప్రభుత్వానికి మన పార్టీ తరఫున ఆలోచనలు తెలియచేయాలని సూచించారు. జెన్ జీ తరం అభివృద్ధికి, వారి ఉపాధి ఉద్యోగావకాశాలకు అవసరమైన వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు.నియోజకవర్గాలలో ఉన్న ప్రధాన సమస్యలపై ఎమ్మెల్యేలు కూలంకషంగా పరిశీలన చేయాలని, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో వాటిని చర్చించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అదే విధంగా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు అనుసరించిన ఉత్తమ విధానాలు, విజయ గాథలను పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలియచేయాలని, వాటిని సభ ముందుకు తీసుకువెళ్దామన్నారు. నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో జనవాణి కార్యక్రమాన్ని చేపట్టే దిశగా చర్యలు మొదలుపెట్టాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు, వారి బాధలు మరింతగా తెలుస్తాయన్నారు.కూటమి పార్టీలపరంగా నియోజకవర్గాల్లో మూడు పార్టీల సమన్వయ సమావేశాలు ప్రతి నెలా నిర్వహించాలన్నారు. ఆ సమావేశాల్లో కూటమి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకొనేలా ముందుకు వెళ్ళాలని, ఈ క్రమంలో సమష్టిగా ఆలోచనలు చేసి, ఒక్కటిగా గళం వినిపించాలన్నారు. కూటమిని బలపరుస్తూనే మన పార్టీని బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలని, ఇందుకోసం మన పార్టీ తరఫున త్రిశూల్ వ్యూహాన్ని అమలు చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలు త్వరలోనే తెలియచేస్తానన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణకు శత్రువులే

జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన పాండు రంగారావు పటేల్, బస్వరాజ్ పటేల్, మల్లప్ప తదితరులకు మాజీ మంత్రి హరీష్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా జడ్పీ స్థానం సహా ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతుందన్నారు. "చోటా భాయ్, బడే భాయ్ ఇద్దరిదీ ఒకే తీరు." బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణకు శత్రువులే, తెలంగాణ పాలిట శకునిలే. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా. 8 ఎంపీలను గెలిపించారన్న కృతజ్ఞత కూడా బీజేపీకి లేదు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలే కేంద్రానికి ప్రాధాన్యం. ఓటు రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతోంది. ఆనాడు దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే, తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేదని ఆరోపించారు.నల్లధనం తెచ్చి రూ.15 లక్షలు ఇస్తానన్న హామీ ఏమైంది ? 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు, పేదలందరికీ ఇళ్లు, బుల్లెట్ రైళ్ల వంటి హామీలు ఏమయ్యాయి. ? రూ.350 ఉన్న సిలిండర్‌ను రూ.1,200, రూ.65 ఉన్న పెట్రోల్‌ను రూ.100 దాటించారు. 2017 నుంచి కొత్తగా జీఎస్టీ తెచ్చి పప్పు, ఉప్పు, సబ్బు, నూనె, షర్ట్, ప్యాంట్, టీవీ, సైకిల్, మోటార్, కారు ఇలా అన్ని రకాల వస్తువుల ధరలు పెంచి ప్రజలను పీడించింది మీ బీజేపీ ప్రభుత్వమే కదా? అని ప్రశ్నించారు. పెంచింది మీరే, తగ్గించినట్లు డ్రామాలు ఆడుతున్నది మీరే. ఎన్నికలు రాగానే చారానా తగ్గించుడు, ఎన్నికలు అయిపోగానే రూపాయి పెంచుడు, ప్రజలను ప్లాన్‌గా మోసం చేస్తున్నారు. తెలంగాణకు కే.సీ.ఆర్, బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అన్నారు. కేసీఆర్ తెలంగాణే తన ప్రాణంగా భావించారు. ఎవరికి కష్టం వచ్చినా ఊరుకోలేదు. కాని రేవంత్ రెడ్డి మాత్రం నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేట ముంచుతున్నాడని ఆరోపించారు.యూరియా కోసం ఏనాడైనా ఇంత తిప్పలు పడ్డామా ? యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందా లేదా ? అని ప్రశ్నించారు. తెలంగాణ రైతులంటే రాష్ట్ర, కేంద్రా ప్రభుత్వాలకి చిన్న చూపు. ఆరుగాలం కష్టపడే రైతు పట్ల ఎందుకు అంత వివక్షన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో పెద్దఎత్తున ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఎన్నికల కోసం కష్టపడి పని చేసి మరింత మంచి ఫలితాలు రాబట్టేందుకు కృషి చేసి, కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో స్థానిక రిజర్వేషన్ కల్పించకపోవడం వల్ల వందలాది తెలంగాణ విద్యార్థులు పీజీ సీట్లు కోల్పోతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.రిజర్వేషన్లు లేకపోవడం వల్ల తెలంగాణ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఈ విషయంలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ఉదాసీనత, నిర్లక్ష్యం కారణంగా ఈ ఏడాది పీజీ వైద్య విద్యా ప్రవేశాల్లో తెలంగాణ విద్యార్థులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారని విమర్శించారు. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలల్లో మొత్తం 1,801 పీజీ సీట్లు ఉంటే వీటిలో 50 శాతం సీట్లు ఆల్ ఇండియా కోటా కింద వెళ్తున్నాయని మిగిలిన 50 శాతం రాష్ట్ర కోటాలో ఉండే సీట్లలో 25 శాతం (సుమారు 450 సీట్లు) మేనేజ్?మెంట్ కోటాగా కింద ఉన్నాయన్నారు. ఈ సీట్లలో స్థానిక రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో మొత్తం సీట్లు ఆల్ ఇండియా విద్యార్థులకు వెళ్ళిపోతున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుకు ఇచ్చిన ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వక పోవడం శోచనీయం అని కాంగ్రెస్ ప్రభుత్వ తీరు తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని ధ్వజమెత్తారు.

ఏపీలో 85 శాతం లోకల్ రిజర్వేషన్ - తెలంగాణలో శూన్యం!

పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే మేనేజ్మెంట్ కోటా సీట్లలో 85 శాతం స్థానిక విద్యార్థులకే రిజర్వేషన్లు కల్పిస్తూ, కేవలం 15 శాతం సీట్లు మాత్రమే నాన్-లోకల్ విద్యార్థులకు కేటాయించిందని గుర్తు చేశారు. ఈ విధానంతో ఆ రాష్ట్ర విద్యార్థులకు పీజీ సీట్లలో పెద్ద ఎత్తున లాభం జరుగుతోందని లేఖలో పేర్కొన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు ఇలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో మన రాష్ట్ర విద్యార్థుల అవకాశాలను ఇతర రాష్ట్రాల విద్యార్థులు కొల్లగొడుతున్నారు. దీని వల్ల 450 పీజీ సీట్లు మొత్తం ఆల్ ఇండియా కోటాకు వెళ్ళిపోతున్నాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ విద్యార్థులు 382 సీట్లు కోల్పోతున్నారని రాసుకొచ్చారు.

# టీడీపీ నాయకులే కల్తీ లిక్కర్ డాన్‌లు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులే పారుతోందని, టీడీపీ నేతలు కల్తీ మద్యం తయారీని పరిశ్రమ స్థాయికి తీసుకువెళ్ళారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొత్త మద్యం పాలసీ ముసుగులో విచ్చలవిడిగా ప్రైవేటు వ్యక్తులకు మద్యం దుకాణాలు కేటాయించి, గ్రామగ్రామాన బెల్ట్ షాప్‌లను ఏర్పాటు చేయించి, ఈ కల్తీ మద్యాన్ని వాటి ద్వారా విక్రయిస్తున్నారని ధ్వజమెత్తారు. నాణ్యమైన మద్యం పేరుతో సీఎం చంద్రబాబు చెబుతున్నది ఈ కల్తీ మద్యం గురించేనని, ప్రజల ప్రాణాలను బలిపెట్టి, టీడీపీ నేతలు తమ జేబులు నింపుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇంకా ఆయనేమన్నారంటే..నాణ్యమైన మద్యం సరఫరా చేస్తానని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, లక్షలాది మంది ప్రాణాలను పణంగా పెట్టి తెలుగుదేశం నాయకుల జేబులు నింపడమే ధ్యేయంగా కల్తీ మద్యం తయారీకి సహకారం అందిస్తున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అండదండలతో టీడీపీ నాయకులే కల్తీ లిక్కర్ తయారు చేసి మందు బాబుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రభుత్వమే లిక్కర్ అమ్మకాలు జరిపితే దానిపై విషప్రచారం చేసిన చంద్రబాబు, కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడంతో వారు రెచ్చిపోయి కల్తీ లిక్కర్ తయారు చేసి సొమ్ము చేసుకుంటున్నారు.తాజాగా మదనపల్లె సమీపంలోని తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువులో శుక్రవారం కల్తీ మద్యం రాకెట్ వ్యవహారం బయటపడింది. ప్రభుత్వ అనుమతి లేకుండా ఏకంగా ఒక డిస్టిలరీ యూనిట్ స్థాయిలో రోజుకు 15వేల కేసుల కల్తీ లిక్కర్ తయారు చేసి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు. ఈ కేసులో మండల స్థాయి టీడీపీ నేత కట్టా సురేంద్ర నాయుడుతోపాటు ఎనిమిది మంది కూలీలను ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు.కానీ ఈ కల్తీ మద్యం రాకెట్ వెనుక రింగ్ మాస్టర్, సూత్రధారుల పేర్లపై ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించడం లేదు. అన్నమయ్య జిల్లాకు చెందిన ప్రభుత్వ కీలక నేతను చంద్రబాబు, నారా లోకేష్‌లే కాపాడుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేలా ప్రతి రెండు జిల్లాలకు ఒక యూనిట్ నెలకొల్పి లిక్కర్ దందా సాగిస్తున్నారు. తాగడానికి మంచినీళ్లు లేని గ్రామాలున్నాయి కానీ, మద్యం సరఫరా జరగని గ్రామాలు ఏపీలో లేవు. వేళలతో సంబంధం లేకుండా 24 గంటలూ ఇంటికే మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిల్లర అంగళ్లలో సైతం మద్యం విక్రయాలు జరుగుతున్నాయంటే పరిస్థితి ఎంత ఘోరంగా తయారైందో చెప్పాల్సిన పనిలేదు.

లిక్కర్ స్కాం పేరుతో వైఎస్సార్‌సీపీపై బురదచల్లారు

వైయస్సార హయాంలో లిక్కర్ కుంభకోణం జరిగిందని ప్రజలను నమ్మించడానికి చంద్రబాబు చేయని కుటిల ప్రయత్నం లేదు. ఆధారాలు లేకపోయినా వైయస్సార్సీపీ నాయకులను, వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులను కక్షపూరితంగా అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టులు చేసి వేధించడమే ధ్యేయంగా లిక్కర్ కుంభకోణం సృష్టించారు. మాజీ ఐఏఎస్‌లు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితోపాటు ఎంపీ మిధున్‌రెడ్డిలను అక్రమంగా అరెస్ట్ చేశారు. తప్పుడు వాంగ్మూలాలు సృష్టించి అరెస్టులు చేసినా ఆ కేసులు కోర్టుల్లో నిలబడలేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ వరుసగా చీవాట్లు తింటోంది. కూటమి ప్రభుత్వ మోసాలతో ప్రజలు విసిగిపోయారు. 16 నెలల పాలనలోనే తీవ్రమైన వ్యతిరేకత తెచ్చుకుంది.

స్పిరిట్ తో కల్తీ మద్యం తయారీ

రాష్ట్రంలో కల్తీ మద్యం రాకెట్ దందాను టీడీపీ మద్యం సిండికేట్ వ్యవస్థీకృతం చేసింది. ప్రభుత్వ పెద్దల అండదండలతో జిల్లాలు, రీజియన్ల వారీగా పంచుకుని మరీ కల్తీ మద్యం దందాను సాగిస్తోంది. నాడు కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో స్పిరిట్‌ను కొనుగోలు చేయడానికి కేంద్రం ఇచ్చిన ఆదేశాలను టీడీపీ మద్యం సిండికేట్ తమ దందాకు అవకాశంగా మలుచుకుంది.

# తక్షణ చర్యలు చేపట్టండి

వివరాల్లోకి వెళితే, కురుపాంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినులు అనారోగ్యం పాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి వెంటనే అధికారులతో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. ప్రస్తుతం పార్వతీపురం ఆసుపత్రితో పాటు విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. వారికి ఎలాంటి లోటూ రాకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో, అనంతపురంలోని శిశు సంరక్షణ కేంద్రంలో ఒక పసిబిడ్డ మృతి చెందిన ఘటనపై కూడా ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ రెండు ఘటనలపైనా సమగ్రంగా దృష్టి సారించి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని మంత్రి సంధ్యారాణికి సీఎం చంద్రబాబు నిర్దేశించారు.మన్యం జిల్లా కురుపాం లోని గురుకుల పాఠశాల లో పచ్చకామెర్లు విజృంభించాయి. దీంతో 60 మంది విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారు.వారిలో 38 మందికి పచ్చకామెర్లు తీవ్రంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం 19 మంది విద్యార్థులను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. దసరా పండగ తర్వాత విద్యార్థులు ఇంటికి వెళ్లి తిరిగిన వచ్చిన తర్వాత అస్వస్థతకు గురయ్యారు.ప్రస్తుతం ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. అసలు విద్యార్థులకు ఎలా పచ్చ కామెర్లు వచ్చాయనే విషయంపై వైద్యాధికారులు దృష్టి పెట్టారు. విద్యార్థుల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు తరలించారు. ప్రస్తుతం విద్యార్థులు చికిత్స పొందుతున్నారు. వారి ఆరోగ్యం నిలకడగా ఉంది.అయితే ఈ విషయం సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది. దీంతో ఆయన స్పందించారు. కురుపాంలో విద్యార్థుల అస్వస్థత ఘటనపై సీఎం ఆరా తీశారు. వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.మరోవైపు అనంతపురం ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. మంత్రి సంధ్యారాణితో మాట్లాడారు. ఆస్పత్రిలో శిశువు మృతి చెందడంపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.విజ్ఞానానికి డిమాండ్ నానాటికీ పెరుగుతోందని అన్నారు. రూ.62,000 కోట్లకుపైగా విలువైన యువత కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని మోదీ ఢిల్లీలో వర్చువల్‌గా ప్రారంభించారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌కు అనుసంధానమైన పథకాలు ఇందులో ఉన్నాయి. అలాగే రూ.60,000 కోట్లతో అమలు చేసే కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత 'పీఎం%-%సేతు' పథకానికి శ్రీకారం చుట్టారు. బిహార్ రాష్ట్రానికి సంబంధించిన మరికొన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 1,000 ప్రభుత్వ ఐటీఐలను హబ్ అండ్ స్పోక్ మోడల్‌గా అభివృద్ధి చేయబోతున్నారు. బిహార్‌లో జన నాయక్ కర్పూరీ ఠాకూర్ స్కిల్ యూనివర్సిటీని సైతం మోదీ ప్రారంభించారు. బిహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యావ్యవస్థ దిగజారిందని, వలసలు పెరిగిపోయాయని మండిపడ్డారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు 'సామూహిక బాధ్యత' అవసరం

ఈ పరుగులో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ డ్రగ్స్ వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ యువతకు శక్తివంతమైన సందేశాన్ని అందించారు.ఈ రన్ కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, సామాజిక బాధ్యత వైపు వేసిన అడుగుగా ఆయన అభివర్ణించారు. మాదకద్రవ్యాల కోరల్లో చిక్కుకున్న యువత జీవితాలు, వారి భవిష్యత్తు నాశనం అవుతున్నాయని ఆయన గట్టిగా హెచ్చరించారు.మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ, డ్రగ్స్ సమస్యను యువతకు ఎదురవుతున్న అతిపెద్ద ముప్పుగా పేర్కొన్నారు. డ్రగ్స్ కేవలం ఆరోగ్యాన్ని మాత్రమే కాక, అత్యంత కీలకమైన విద్య, మరియు విద్యార్థులలోని సహజమైన ప్రతిభను కూడా అడుగంటిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన యువశక్తి మాదకద్రవ్యాలకు బానిసలైతే అది సమాజానికి తీరని నష్టమని ఆయన అన్నారు. అందుకే ప్రతి యువకుడు ఈ ప్రమాదంపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ఎంతైనా అవసరమని సూచించారు.ఈ వ్యతిరేక పరుగు స్ఫూర్తితో, ప్రతి యువకుడు కేవలం తనకే కాకుండా, తన చుట్టూ ఉన్నవారికి కూడా డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని చేరవేయాలని మంత్రి పిలుపునిచ్చారు. డ్రగ్స్ నుంచి తమ మిత్రులను, పరిచయస్తులను దూరంగా ఉంచేందుకు ప్రయత్నించే బాధ్యతాయుత ప్రచారకర్తలుగా యువత మారాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. మాదకద్రవ్యాల నివారణ అనేది ప్రభుత్వం లేదా పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, అది సామూహిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ లేని సమాజం కోసం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. యువత భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే, డ్రగ్స్‌ను పూర్తిగా అరికట్టాలని తెలిపారు. యువత తమ శక్తిని, సమయాన్ని నిర్మాణాత్మక అంశాలపై కేంద్రీకరించాలని, క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనాలని కోరారు. మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని, తద్వారా సురక్షితమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని మంత్రి తన సందేశాన్ని ముగించారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద 'స్టాప్ సబ్స్ టెన్స్ అబ్యూస్' రన్ జరిగింది. ఈ రన్‌ని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు.

# భాజపా పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

గాయత్రి వార్తలు:
న్యాల్ కల్ మండలంలోని రాజోళ, గణేష్ పూర్, మరియం పూర్, ఇబ్రహీంపూర్ గ్రామాలకు చెందిన భాజపా పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం ఉదయం మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కే.మాణిక్ రావు సమక్షంలో భాజపా పార్టీ నేతలు పాండు రంగారావుపాటిల్,బసవరాజ్ పాటిల్, మల్లప్ప,జరప్ప,శివకుమార్,భీమన్న, రాజు, తదితరులు భాజపా పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరారు.




# మంచినీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు మాజీ మేయర్ సునీల్ రావు.



గాయత్రి వార్తలు:
నగర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సరఫరా నిరంతరంగా కొనసాగించాలన్నారు మాజీ మేయర్, బీజేపీ నాయకులు యాదగిరి సునీల్ రావు. నగరంలోని 33వ డివిజన్ భగత్ నగర్ పోలీస్ క్వార్టర్స్ ఎదురుగా తలెత్తిన మంచినీటి సమస్యను ఆయన స్వయంగా సందర్శించి, సమస్యను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల అవసరాలు తీర్చడంలో ఆలస్యం జరగకూడదని, ప్రతి ఇంటికీ సమృద్ధిగా తాగునీరు చేరేలా చర్యలు తీసుకోవాలని సునీల్ రావు స్పష్టం చేశారు.

# ఉమ్మడి మెదక్ జిల్లాలోనాటు కోడికి పెరిగిన డిమాండ్.

గాయత్రి వార్తలు:
ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా నాటు కోడికి డిమాండ్ అధికంగా పెరిగింది. దసరా పండుగ నుంచి ఒక్కో నాటు కోడి రూ.800 నుంచి రూ.1,500 వరకు విక్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది నాటుకోడి పెంపకాలపై శ్రద్ధ చూపుతున్నారు. కొన్ని మహిళా సంఘాలు స్వయం ఉపాధి పథకం కింద నాటు కోళ్ల పెంపకం ప్రోత్సహించడంతో గ్రామీణ ప్రాంతాల్లో నాటు కోళ్ల పెంపకాలు మరింత పెరిగాయి. నాటు కోడి తింటే మంచిందని పలువురు అంటున్నారు.



# బాబు క్యాంపులో మహా అన్నదానం

**అన్ని దానాలలో కన్నా.... అన్నదానం మిన్న**
**బాబు క్యాంపు మాజీ ఎంపీటీసీ కూసన వీరభద్రం దంపతులు**

గాయత్రి వార్తలు:
చుంచుపల్లి ,మండల పరిధిలోని బాబు క్యాంప్ నందు దేవి శరన్నవరాత్రుల ముగింపు వేడుక సందర్భంగా మండవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాబు క్యాంప్ మాజీ ఎంపీటీసీ , టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం దంపతులు పాల్గొని వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని , అన్ని దానాలలో కన్న అన్నదానం మిన్న అని ఆయన అంటూ , కనకదుర్గమ్మ దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో , పాడి పంటలతో ఆరోగ్యంగా ఉండాలని అయన ఆకాంక్షించారు . అనంతరం ఆయన భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు .ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు , స్థానిక మహిళలు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామంలో 9 అడుగుల కొండచిలువ కలకలం, అటవీశాఖ అధికారుల అప్రమత్తత



గాయత్రి వార్తలు:
గ్రామంలో 9 అడుగుల కొండచిలువ కలకలం, అటవీశాఖ అధికారుల అప్రమత్తత
హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం గుంటూరుపల్లి గ్రామంలో ఊరంకి లక్ష్మి ఇంటి వద్ద ఆదివారం 9 అడుగుల కొండచిలువను గ్రామస్తులు గుర్తించారు. వెంటనే ఎల్కతుర్తి పోలీసులకు సమాచారం అందించడంతో, పాములు పట్టే శ్రీధర్ అనే యువకుడి సహాయంతో దానిని పట్టుకున్నారు. వర్షాకాలంలో పాముల సంచారం ఎక్కువగా ఉంటుందని, రైతులు వ్యవసాయ బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని ఎల్కతుర్తి సీఐ రమేష్, ఎస్సై ప్రవీణ్, కానిస్టేబుల్ రాజు, గణేష్ తెలియజేశారు

# ఉద్యోగరీత్యా పదవీవిరమణ సహజమే

**- టీజీఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**
**- మూసి డిప్యూటీ కలెక్టర్ శివ కుమార్.**

గాయత్రి వార్తలు:
ఉద్యోగరీత్యా పదవీ విరమణ సహజమేనని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ చైర్ పర్సన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, మూసి డిప్యూటీ కలెక్టర్ శివకుమార్ లు అన్నారు ఆదివారం సంగారెడ్డి పట్టణం క్లాసిక్ ఫంక్షన్ హాల్లో గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ గోవింద్ రావ్ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు విధి నిర్వహణలో అంకితభావంతో పని చెసి జిల్లా లో వయోజన విద్యాశాఖలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దమే లక్ష్యంగా పని చేసి అందరి మన్ననలు పొంది నేడు పదవి విరమణ పొందుతున్న గోవింద్ రావ్ శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతో గడపాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ చందర్ నాయక్, డిసిసిబి మాజీ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోవర్ధన్ నాయక్, సంగారెడ్డి తాసిల్దార్ జయరాం, విశ్రాంత గిరిజన అభివృద్ధి అధికారి చంద్ర కాంత్, దేవిదాస్, గోపాల్ ,హరిసింగ్,సాయిలు, జయరాం సాయిలు మెదక్ డిటిఎఫ్ ఎక్సైజ్ సిఐ గోపాల్,హౌసింగ్ డి.ఈ, రామావత్ ప్రభు,శంకర్,కిషన్,జగదీష్, నర్సింగ్ బలరాం, తులసిరామ్, సాయిలు, ఖుబ్య, గోపాల్ రిటైర్డ్ ఏటిఓ, పాండురంగం, ప్రకాష్ గణేష్ రావు, మోహన్ లాల్,రఘు పాండు,హరిసింగ్, రాములు నాయక్, కిషన్,దన్ సింగ్, శ్రీనివాస్, గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ సుదర్శన్, పూర్ణత్, రవీందర్,



రణిజ్య, కిరణ్,ప్రవీణ్,వినీత్,అశ్విని అశోక్, సౌమ్య అచ్యుత్ రావు లు పాల్గొన్నారు

# బహుజనుల ఐక్యతతో అధిక సీట్లు గెలిద్దాం .

గాయత్రి వార్తలు:
బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్.. సిద్దిపేట జిల్లాలో రేపు జరగబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో బహుజనులను చైతన్యపరిచి ఎక్కువ సీట్లు గెలిచేందుకు ప్రయత్నం చేద్దామని జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్ పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న 26 జెడ్పిటిసి లను కనీసం మొత్తం సీట్లుగెలిచే విధంగా ప్రణాళికలు తయారు చేసుకుని ముందుకు వెళు తున్నామని ఈరోజు హుస్నాబాద్ పట్టణ B S P పార్టీ ఆఫీసులో జరిగిన కార్యక్రమం లో తెలపడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ పార్టీ మాత్రమే బీసీలకు పూర్తి సహకారంగా పనిచేస్తుంది. మిగతా పార్టీలు బీసీల పట్ల చిత్తశుద్ధితో లేకపోవడం చాలా బాధాకరం. బీసీల జీవితాలతోని ఈరోజు బీసీ బిల్లు అంటూ రోజుకో మాట మాట్లాడుతూ బీసీలను మభ్యపెడుతున్నారు ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలు, బీసీ సామాజిక వర్గం గమనిస్తున్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ మైనారిటీ అగ్రవర్ణ పేదల హక్కుల కొరకు ఒక బీఎస్పీ పార్టీ మాత్రమే పనిచేస్తుందని జిల్లా ప్రజలు గమనించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. వచ్చే ఎన్నికలలో బీఎస్పీ పార్టీని ఆదరించి



అధిక సీట్లలో గెలిపించవలసిందిగా ఈ సందర్భంగా కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బి ఎస్ పి పార్టీ జిల్లా ఇన్చార్జి దేగల వెంకటేష్, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, అధ్యక్షులు వెలుపుల రాజు, పార్టీ నాయకులు బోయని బాబు, మారేపల్లి సుధాకర్, హనుమంతు, రాంబాబు, భూసమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు సహాయం చేస్తున్న ఎమ్మెల్యే తల్లి బొజ్జల బృందమ్మ

శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు:
( రిపోర్టర్ - మునిరత్నం)
ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఆర్థిక సాయం అందజేయడంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల బృందమ్మ తల్లి ముందుండి సహకరిస్తున్నారు. శ్రీకాళహస్తి రూరల్ మండల పరిధిలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కోసం అభ్యర్థించిన 14 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా విడుదల అయిన మొత్తం రూ. 9,04,857 విలువైన చెక్కులను మంజూరు చేశారు.



లబ్ధిదారుల వివరాలు:
లక్ష్మి (ఇనగలూరు) 77,234
శివకుమార్ (తొండమనాడు) 23,000
వేణు (ఊరందూరు) 18,541
వెంకటయ్య (వెడం) 1,34,178
వెంకటేష్ (రెడ్డిపల్లి) 2,78,542
ముని చైతన్య (ఊరందూరు) 18,819
శేఖర్ (బ్రహ్మనపల్లి) 22,500
శివయ్య (కాపుగున్నేరి) 45,895
ధరణి (యార్లపూడి) 41,040
మధురంభ (యార్లపూడి) 51,873
వెంకటేశ్వర రెడ్డి (అమ్మపళ్లెం) 71,718
కృష్ణమ నాయుడు (కమ్మకోత్తూరు) 20,227
సాయి సునీల్ (ఎంపేడు) 71,282
ఈ సందర్భంగా ఎమ్మెల్యే తల్లి బృందమ్మ మాట్లాడుతూ "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ నిరుపేదల పక్షాన నిలుస్తారన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా నిలిచే నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారు" అని పేర్కొన్నారు.

# లంబాడీల ఆత్మగౌరమున కై లంబాడీల మహా సమ్మేళనం

గాయత్రి వార్తలు:
లంబాడీల ఆత్మగౌరమున కై లంబాడీల మహా సమ్మేళనం చలో హుస్నాబాద్ వాల్ పోస్టర్లను సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో గిరిజన నాయకులు ఆవిష్కరించారు. ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటీషన్ వేసిన కొంతమంది నాయకుల విధానానికి వ్యతిరేకంగా హుస్నాబాద్ తిరుమల గార్డెన్ లో లంబాడీల మహా సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు గిరిజన ఉద్యోగస్తులు, గిరిజన సంఘాల నేతలు తెలిపారు. రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి గిరిజన తండా నుండి పెద్ద ఎత్తున గిరిజనులు సభకు హాజరుకావాలని కోరారు. సుప్రీంకోర్టులో వేసిన పిటీషన్ వేసిన నాయకులు బేషరతుగా తమ పిటీషన్ ను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే అంశంపై అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలన్నారు. ఈ నెల 8వ తేదీ శుక్రవారం హుస్నాబాద్ లోని ఏనె అమరవీరుల స్తూపం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా తిరుమల గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ర్యాలీ, సభలో గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని జాతి ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగలు బానోతు కిసన్ నాయక్, లావుద్య బిక్షపతి, లావుద్య రవి, గుగులోతు శంకర్ నాయక్, గుగులోతు హరియా నాయక్, గిరిజన సంఘ నాయకులు భూక్య శ్రీనివాస్ నాయక్, గుగులోతు భీమ సాయబ్, భూక్య సరోజన, గూగులోతు రాజు నాయక్ ,మాలోత్ రామచందర్ నాయక్, గుగులోతు శివరాజ్ నాయక్, భూక్య వీరన్న నాయక్ ,ధరావత్ తిరుపతి నాయక్, లకవత్ వెంకటేష్ నాయక్, మూడవ వసంత్ నాయక్, భూక్య మోతిలాల్ నాయక్ , లావుద్య కైలు నాయక్, లావుద్య భీఖ్య నాయక్, మాలోత్ సత్యం నాయక్ ,గూగుల్ రవి నాయక్, బానోతు భాస్కర్ నాయక్, గుగులోతు లక్పతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.





# పేదల అవసరాలు తీర్చుతున్న పేట బ్రదర్స్


శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
(రిపోర్టర్ మునిరత్నం)
జనసేన పార్టీ గ్రామ పర్యటనలో భాగంగా తొట్టంబేడు మండలం పొయ్య పంచాయతీ ఎస్టీ కాలనీని పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ ఆధార్ కార్డులు లేకపోవడం వలన రేషన్ కార్డులు పొందలేకపోతున్నామని, దానివల్ల రేషన్ బియ్యం దొరకడం లేదని తెలియజేశారు. వారి సమస్యను పరిష్కరించడానికి గిరిజనులను నేరుగా సచివాలయానికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. అయితే రేషన్ కార్డులు సిద్ధం అయ్యేంతవరకు గిరిజనులకు తక్షణ ఉపశమనంగా సహాయం అందించాలని భావించిన పేట బ్రదర్స్ సానుభూతి చాటారు. ఈ క్రమంలో దాదాపు 400 కిలోల బియ్యం, మహిళలకు బట్టలు, పిల్లలకు బిస్కెట్లు అందజేశారు. పేదల అవసరాలు తీర్చే కార్యక్రమంలో పేట బ్రదర్స్ చొరవ స్థానికంగా ప్రశంసలు పొందింది.ఈ సేవా కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను, మనీ, దినేష్, ప్రదీప్ కుమార్, పసల సురేష్, లక్ష్మణ్, మహేష్, కల్లిపూడి వెంకటేష్, ముని చంద్ర, గోపి, ముని కుమార్ పాల్గున్నారు



# జోడీ కుదిరిందా?



'ఆజాద్' సినిమాతో ఈ ఏడాది ప్రారంభంలోనే ప్రేక్షకుల్ని అలరించింది రవీనా టాండన్ కుమార్తె రాషా థడానీ. ఈ చిత్రంతోనే సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ యువ కథానాయిక.. ఇప్పుడు తన తదుపరి సినిమా కోసం సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె, 'కిల్' ఫేమ్ లక్ష్యతో కలిసి ఓ చిత్రంలో నటిస్తుందట. దీనికి 'యాన్ యాక్షన్ హీరో' ఫేమ్ అనిరుధ్ అయ్యర్ దర్శకత్వం వహిస్తున్నట్లు సమాచారం. "ఓ సరికొత్త రొమాంటిక్ ప్రేమకథతో యాక్షన్ థ్రిల్లర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇంకా పేరు ఖరారు కానీ ఈ ప్రాజెక్టుతో తొలిసారి తెరను పంచుకోబోతున్న రాషా, లక్ష్య జోడీ ఆకట్టుకునేలా ఉంటుంద"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇటీవలే 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' సిరీస్‌తో సందడి చేశారు లక్ష్య.



## భర్త మహాశయులకు విజ్ఞప్తి!

కథానాయకుడు రవితేజ.. దర్శకుడు కిశోర్ తిరుమల కలయికలో ఓ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా స్పెయిన్‌లో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకునేందుకు సిద్ధమైంది. ఈ షెడ్యూల్‌లో భాగంగా కీలక సన్నివేశాలతో పాటు రెండు పాటల్ని తెరకెక్కించేందుకు ప్రణాళిక రచించారు. ఇప్పుడీ చిత్ర టైటిల్‌కు సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఇన్నాళ్లు దీని కోసం 'అనార్కలి' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం సాగగా.. ఇప్పుడు 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే పేరు వైపు చిత్ర బృందం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. త్వరలో ఓ ప్రత్యేక వీడియోతో ఈ టైటిల్‌పై స్పష్టత ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇది రవితేజ మార్క్ యాక్షన్, వినోదాల మేళవింపుతో సాగే కుటుంబ కథా చిత్రంగా ఉండనుంది. సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.



## అలా వచ్చిన ఏ అవకాశాన్నీ తిరస్కరించను

వైవిధ్యమైన కథలు, సహజమైన నటనతో సినీప్రియుల మదిని దోచుకుంటుంది అందాల తార రుక్మిణీ వసంత్. అగ్రతారల సరసన అవకాశాల్ని అందుకుంటోన్న ఈ తార.. ప్రస్తుతం 'కాంతార: చాప్టర్ 1' సినిమాతో రిషబ్ శెట్టితో కలిసి థియేటర్లలో సందడి చేస్తోంది. విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న ఈ చిత్రంలో యువరాణి కనకవతి పాత్రలో కనిపిస్తూ అలరిస్తుంది రుక్మిణి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది.

"నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఆయన ప్రీమియర్స్ చూడడం వల్లే నాకు ఇందులో అవకాశం వచ్చిందని అనుకుంటున్నా. 'కాంతార' చిత్రబృందం ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా? అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఇందులో నటిస్తానని కలలో కూడా ఊహించలేదు. ప్రస్తుతం ఈ సినిమాకు థియేటర్లలో ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రం నన్ను సవాలు చేయడమే కాకుండా.. భవిష్యత్తులో ఎలాంటి కథలు ఎంచుకోవాలో నేర్పించింది. రిషబ్ శెట్టి ఈ చిత్రానికి మూల స్తంభం".

### భిన్నమైన పాత్రలకే నా ప్రాధాన్యం

"'సప్తసాగరాలు దాటి' సినిమా నుంచి ఇప్పుడు వచ్చిన 'కాంతార: చాప్టర్ 1' వరకు నేను పోషించిన పాత్రలు అద్భుతమైనవి. కొన్ని సందర్భాల్లో చాలా మంది వెనక్కి తిరిగి చూసుకుంటే మీ ప్రయాణం ఎలా అనిపిస్తుందని అడుగుతుంటారు. కానీ ఇంకా నాకు ఆ సమయం రాలేదు. భవిష్యత్తులో వస్తుందని ఆశిస్తున్నా. ఇన్నేళ్ల నా సినీ ప్రయాణం గురించి చెప్పాలంటే విభిన్న రకాల పాత్రలను ఎంచుకోవడానికే ప్రయత్నించాను. వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చా. ఎంపిక చేసుకున్న ప్రతి పాత్రకి నా వంతు కృషి చేసి.. ఫలితాన్ని ప్రేక్షకులకే వదిలేస్తా. నాలో ఉన్న ప్రతిభను గుర్తించి మంచి అవకాశాలు రావడం వల్లే.. సినీరంగంలో ఇంత దూరం వెళ్లగలిగాను".

### స్కూల్ సమయంలోనే

"ప్రస్తుతం సినీతారలు భాషతో సంబంధం లేకుండా సినిమాల్ని ఎంచుకుంటున్నారు. నేను కూడా అదే బాటలో వెళ్తానని కచ్చితంగా చెప్పలేను. కానీ అవకాశాలు వస్తే.. అందమైన పాత్రలు లభిస్తే తప్పకుండా అంగీకరిస్తా. స్కూల్లో ఉన్నప్పటి నుంచే మలయాళ సినిమాలు చూసేదాన్ని. సహజత్వానికి చాలా దగ్గరగా ఉంటాయి. హిందీ, మలయాళం, తెలుగు, తమిళం ఇలా ఏ భాషలోనైనా ఒక రొమాంటిక్ కామెడీ చిత్రం చేయాలనే కోరిక ఉంది. ఇలాంటి ప్రాజెక్టుల కోసం ఎదురుచూస్తున్నా. త్వరలోనే నా కోరికలు నెరవేరుతాయని భావిస్తున్నా. నన్ను వెతుక్కుంటూ వచ్చిన అవకాశాలను అంగీకరిస్తాను.. తప్పా తిరస్కరించను".


### ఇవన్నీ తాత్కాలికం

"ఈ మధ్య నన్ను క్రష్ లాంటి పదాలతో పిలుస్తున్నారని కొందరు చెప్పారు. ఇలాంటివి వినడానికి చాలా మధురంగా ఉంటాయి. కానీ వీటి గురించి ఎక్కువగా ఆలోచించను. ఎందుకంటే ఇవన్నీ తాత్కాలికమైనవి. కాలక్రమేణా అవి మారుతుంటాయి. ఒక్క విషయంలో మాత్రం చెప్పలేనంత సంతోషంగా ఉన్నా. అదేంటంటే.. నన్ను 'సప్తసాగరాలు దాటి'లోని ప్రియ పాత్రతో ప్రేక్షకులు పిలుస్తుంటారు. ఆ పాత్ర వారికి చాలా చేరువయ్యింది. మొదట్లో దీన్ని అభిమానులు ఎలా స్వీకరిస్తారో అని అనుకున్నా. కానీ ఇంత సింప్లిసిటీతో కూడిన పాత్రను కూడా సినీప్రియులు ఆదరించినందుకు ఆనందంగా ఉంది".



## నవ్వులు పంచే పురుషుడు


సప్తగిరి, పవన్ కల్యాణ్, కసిరెడ్డి రాజ్‌కుమార్ ప్రధాన పాత్రధారులుగా వీరు ఉలవల తెరకెక్కించిన చిత్రం 'పురుషః'. బత్తుల కోటేశ్వరరావు నిర్మించారు. వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్, అనైరా గుప్తా కథానాయికలు. వెన్నెల కిశోర్, వీటీవీ గణేశ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు చిత్ర బృందం ప్రకటించింది. "ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం" అని దర్శక నిర్మాతలు తెలిపారు. ఈ సినిమాకి సంగీతం: శ్రవణ్ భరద్వాజ్.



## ప్రేమ.. సస్పెన్స్.. థ్రిల్

నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రధారులుగా నాగ రాజశేఖర్ రెడ్డి తెరకెక్కించిన చిత్రం 'ఓ చెలియా'. రూపశ్రీ కోవూరు నిర్మించారు. అజయ్ ఘోశ్ కీలక పాత్ర పోషించారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే హీరో నవీన్ చంద్ర ఇటీవల ఈ చిత్ర గీతాన్ని విడుదల చేశారు. "కొంచెం కొంచెంగా" అంటూ సాగే ఈ పాటకు ఎంఎం కుమార్ స్వరాలందించగా.. సుధీర్ బగాడి సాహిత్యమందించారు. వాగ్దేవి, మనోజ్ ఆలపించారు. ఈ సందర్భంగా నవీన్ చంద్ర మాట్లాడుతూ.. "ప్రేమ, సస్పెన్స్, థ్రిల్.. ఇలా అన్ని అంశాల్ని కలగలిపి ఈ చిత్రం తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. ఇది తప్పకుండా అందరికీ నచ్చేలా ఉంటుందని నమ్ముతున్నా" అన్నారు. ఈ సినిమాకి కూర్పు: ఉపేంద్ర, ఛాయాగ్రహణం: సురేశ్ బాలా.

## వాళ్ల ఘర్షణతో.. కాంతార కథ అప్పుడే పుట్టింది




రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని సొంతం చేసుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రిషబ్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 20 ఏళ్ల క్రితం తన గ్రామంలో జరిగిన ఓ ఘర్షణ నుంచి కాంతార కథ పుట్టిందని చెప్పారు. అందరూ ఈ సినిమా క్లైమాక్స్ గురించి మాట్లాడుకుంటున్నారని.. తాను కేవలం ఆ సన్నివేశాల విజువల్స్ మాత్రమే ఊహించుకున్నానని.. తన వెనక ఏదో శక్తి ఉండి వాటిని రాయించిందని నమ్ముతున్నట్లు తెలిపారు.

"ప్రేక్షకులు ఈ సినిమాను ఆదరిస్తారని తీసే సమయంలోనే అనిపించింది. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే కథ. ఇలాంటివి ఎప్పుడూ ఆదరణను సొంతం చేసుకుంటాయనే నా నమ్మకం మరోసారి నిజమైంది. ఆలోచింపజేసే విషయం కథలో ఉంటే ప్రేక్షకులు కచ్చితంగా థియేటర్ వెలుపల కూడా దాని గురించి చర్చించుకుంటారు. మన కంటెంట్ సామాన్యుడికి కూడా అర్థమయ్యేలా తీయాలి. అలా తీయలేకపోతే అది ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమవుతుంది"

"20 ఏళ్ల క్రితం మా గ్రామంలో జరిగిన ఓ సంఘటన కాంతార కథ రాయడానికి సాయపడింది. వ్యవసాయ భూమి కోసం ఒక అటవీ అధికారికి, రైతుకు మధ్య ఘర్షణ జరిగింది. దాన్ని నేను ఇద్దరు మనుషుల మధ్య ఘర్షణగా చూడలేదు.. ప్రకృతిని కాపాడే వారి మధ్య ఘర్షణగా చూశాను. ఈ అంశంతో కథ రాయాలని నిర్ణయించుకున్నాను. మన సంస్కృతి మొత్తం వ్యవసాయం చుట్టూ ఎలా తిరుగుతుందో ఆలోచించడం ప్రారంభించాను" అని తెలిపారు.

## గర్భిణుల హత్యలు



వజ్ర యోగి, శ్రేయ భర్తీ జంటగా సుధాకర్ పాణి తెరకెక్కించిన చిత్రం 'సి మంతం'. ప్రశాంత్ టాటా నిర్మించారు. ఈ చిత్ర టీజర్‌ను దర్శకుడు తేజ ఇటీవల విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "టీజర్ ఆసక్తిరేకెత్తించేలా ఉంది. బీజీఎం, విజువల్స్ చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. సినిమా విజయవంతమవ్వాలని కోరుకుంటున్నా" అన్నారు. "ఇదొక విభిన్నమైన క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్. గర్భిణీలపై జరిగే హత్యల నేపథ్యంలో సాగుతుంది" అని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాకి సంగీతం: ఎస్.సుహాస్.